# స్వాగతం

ఎప్పుడు ఏదో వినిపించాలి మన సభలో అనుకుంటూనేవున్నాను. లగ్నం కుదిరింది. తాతాజీ శతజయంత్యుత్సవ సభ ఆ మధ్య ప్రెస్ క్లబ్ లో జరిగింది. నల్గురూ నాలుగు మాటలూ అన్నారు ఘనంగా వారి గురించి. విని సంతోషంగా చప్పట్లు కొట్టాం.

ప్రతీ బుక్కూ అడుక్కొని చదవడం మీద సర్దాకంటే కొనుక్కు చదవడం మీద నమ్మకం కుదిరింది. దానికీ ఓ కారణం వుంది. ద్వారం పక్కనే బుక్ స్టాల్ లో "రిడక్షన్ సేల్" గొప్ప ఆకర్షణంగా వుంది. పది రూపాయిల నోటొకటి తీసిచ్చి ఓ బుక్కందుకున్నాను. మరివలెనే గతి మనసులో అడుక్కునే వాసన వుంది కదా అదే చేతికి వచ్చింది. "అడుక్కుతినేవాళ్ళ" గురించి అది! ఇంతలో నేనడక్కుండానే పదిరూపాయల తాలూకు చిల్లర బిల్ ఇచ్చారు. ఆహా! పదిరూపాయలు ఇస్తే తిరిగి చిల్లర రావడం ఉందన్న మాట ఈ దేశంలో ఇంకా.

వెనకటిరోజుల్లో ఈ రచన అరువు తెచ్చుకుని చదివాను. బాగుందనుకున్నాను. ఈసారి డబ్బిచ్చి కొన్నాను కదా ఇంకా బాగుందే అనుకున్నాను. అసలు ఈ బుక్కునే ఎందుకు ఎలా తీసుకున్నానూ అంటే - అంతకుముందే ఒకందుకు అడుక్కోడం మొదలు పెట్టాల్సిన అవసరం ఏర్పడింది. దానికి నేనొక అందమైన పేరు పెట్టాను. "చందా"లు అని. ఔనూ! తాతాజీకంటే నేను కాస్త చురుగ్గా ఉన్నట్లున్నానే పేర్లు పెట్టడంలో. శృతిమించకుంటే రాగాన పడినట్లు — అడుక్కోడాన్ని అందంగా చందాలన్నాను కదా. హుందాగా అడక్కుండా కావలసినదాన్ని తీసేసుకో వచ్చునే. దాన్ని "దొంగ"తనం అంటారు కాబోలు. మరీ అవసరం వస్తే తప్ప ఆ పనిలో ప్రమాదమున్నట్లున్నది. నాకెందుకు దాని జోలి.

విశ్వవ్యాప్తిగా వున్నదని తాతాజీ గారు ఒప్పుకున్న ముష్టి వాటిక — భాషలో బిచ్చం అంటే అడుక్కోడంతో సులువులు మెళుకువలు చెప్తారేమో అని ఆశపడ్డాను. రాజకీయ నాయకుల్లాగా సానుభూతి చూపించాదేతప్ప ఏదీ వేయి (కలం) విదపలేదే.

అడుక్కుతినేవాళ్ళు — (తినకండా) అడుక్కునేవాళ్ళు మరియు అడగజాలని వాళ్ళు అని ముచ్చటగా మూడు కేటగిరీలు విడదీశారు తాపేవారు. చిన్న మార్పు చేశాను నా వీలుకోసం. అడగజాలని. అడుక్కునేవాళ్ళ వర్గంలో

జేరిపోయాను. ముష్టెత్తడానికి ఆయన నిర్ణయించిన "యోగ్యత" కూడా నాకు లేదు. అందుకని పదవులు వదులుకుంటామా-భారతీయులం అందునా తెలుగు వారం! తాపీవారి పీఠికనిబట్టి "అడుక్కుతినే" కథలు 1850 లోపున వ్రాసినట్లున్నారు. ముష్టివాళ్ళ ఇంటర్వ్యూలు ఆయన సేకరించినవే ఐనా అడుక్కునే వాడిని నమ్మడం అమాయకత్వమేనేమో. సృష్టిలో మరేప్రాణికి అడుక్కునే అవస్థలేదు. మరేప్రాణికీ ఆకలి తీర్చుకోవడం తప్ప మరోపని లేదుకదా? ధర్మం చెయ్యండి బాబూ అని బిచ్చగాడు హెచ్చరించే దుస్థితిలో వున్నవాడున్నాడా? అసలు ఉన్నవాడు ధర్మం దానం చేయడం వలన బిచ్చగాళ్ళు తయారైనారేమో. అవిటివాళ్ళు ఆ రోజుల్లో అడుక్కోవలసి వచ్చేది కాబోలు. నేడు వికలాంగులకి కూడా ఎన్నో విద్యలున్నాయి!

రేపు - మాపు దాతలు: వీళ్ళూ దుర్మార్గులంటే - ఇవ్వమూ అని చెప్పరు. ఒకవేళ ఇద్దామనుకున్నా వెంటనే ఇస్తే విలువ తెలియదని కాబోలు, రేపురా మాపురా అని పదిసార్లు తిప్పుకొనిగాని ఇవ్వరు. ఈలోగా మనసుమారి ఇవ్వక పోనూవచ్చు. లేదుపో అనే దాతలు నిజాయితీగలవారే. అవసరంకొద్ది అడుక్కునేది మనిషి. దేశమంటే మనుషులోయ్ అన్నాడు మహాకవి. అందుచేత మనదేశం పరాయి దేశాల్ని అడుక్కుతింటున్నది. ఎందుకు? ప్రజాశ్రేయస్సుకిగాదు. దానికి పొదుపు ఉద్యమాలున్నాయికదా! మహానాయకుల విదేశీ వైద్యానికి, పరదేశ ప్రముఖులకి విందులు చేయడానికి, ఆసియాడ్ విలేజి కట్టడానికి, గొప్ప కల్చరల్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేయడానికి - అన్నిటికంటే ముఖ్యం ప్రభుత్వం సాధించిన ఘన విజయాలని ఫిలిండివిజన్ ద్వారా, టి.వి. ద్వారా, ఆకాశవాణి ద్వారా ఖరీదైన ప్రభుత్వ పత్రికలద్వారా చాటి చెప్పడానికి.

తాపీ ధర్మారావుగారు ఇప్పుడు ఏసు క్రీస్తులాగా లేచివస్తే అడుక్కుతినే వాళ్ళు, దొంగలుగానూ, చందాదారులుగానూ మారడం చూస్తారు. పిలిచి పిలిచి-సన్మానాలు, బిరుదులు, మనీపర్సులు దానం చేయడం చూస్తారు. దానధర్మం ఫలితం - దొంగతనం, బద్ధకం అని తెలిసి విస్తుపోతారు. ఇంతలో యూనియన్ వస్తుంది. మమ్మల్ని "అడుక్కుతినే వాళ్ళని" అవమానపరుస్తావటయ్యా? మీకు చేతగానిదాన్ని మీకల్లగానిదాన్ని మేం చేస్తుంటే ఓర్వలేక ప్రతివాడూ దేశానికి దేశమే మాకు పోటీపడ్తున్నదే - దానికి గొప్ప పబ్లిసిటీ ఉన్నదే. అసలు రెండ్రూపాయలకి బియ్యం, పది రూ॥ బట్టలు, పామాలిన్ దొరుకుతున్న రామ రాజ్యంలో ఈ అడుక్కుతినే మాట ఏదీ? చెప్పు. తప్పుని ఒప్పుకో వయ్యా మహానుభావా. వీధివీధికి ఐడి. కాన్వెంట్ లున్నాయి. కరపత్రాలు చదూకుంటాం- కార్పెట్ లేసుకుంటాం. ఫోనుల్లో చెప్పుకుంటాం - మహాసభలు మావల్లకాదు.

తాతాజీగారి గురించి చెప్పినా, రాసినా పూర్తిగా తెలుసుకునే ఓపికా, తీరికా

మనకులేవు. ఒకర్ని మెచ్చుకోలేక పోయినా విమర్శించడము మన జన్మ హక్కు. లాభం వుంటుందంటే పొగ డటం మన ధర్మం. విమర్శకీ, పొగ డ్తకీ మధ్యే మార్గం అభిప్రాయాలు వెలిబుచ్చడము! ఎందుకైనా మంచిదని ముందుచూపుగా తాతాజీ "చిన్నమనవి" అంటూ ఈ అడుక్కు తినడాన్ని "ఆంధ్రసహృదయులకు" సమర్పించు కుంటున్నానన్నారు. "స" లేని హృదయా లుంటాయని తెలియక.

"ముష్టి" దేశానికి కళంకం అంటా రెవరయినా? ఆకలికోసం అడిగేదేనా ముష్టి? "కాదేదీ కవితకనర్హం" అని మహాకవి అంటే కానిదేదీ ముష్టికనర్హం అని నేనంటున్నాను. నా ఉపన్యాసం వినండి, నా రచన చదవండి. మా తయారీ (ప్రొడక్ట్) కొనండి. నా ప్రేమని అంగీకరించు, నన్ను ప్రేమించు (ప్రేమభిక్ష) నేనే దేవదూతను లేక నేనే దేవుడ్ని పూజించండి- ఇలా సవా లక్ష అడుక్కోడమే కదా.

"సమానంగా వుండవలసిన మానవ సమాజంలో" ఎలా? అని నా సందేహం!

రాసేవాడొకడూ చదివేవాడొకడూ— పాలించేవాడొకడూ పాలితుడొకడూ - సమస్య ఏదయినా సందర్భం చూసుకో మన్నాడు తాతాజీ- కాదనడమెందుకు.

ఈనాడు భారతభూమి సుందరంగా లేదు. బిచ్చగాళ్ళు లేరు. ఉన్నదల్లా దొంగలు, నటులు అంతే. ఇచ్చేవాడు- పుచ్చుకునేవాడు కలిసి అడుక్కునేవాళ్ళని తయారుచేశారు—లేదా అయ్యారు.

పుస్తకంలో మచ్చుతునకలు :—

• ఎప్పుడో ఎవరో అధికారులొచ్చి ఈ బిచ్చగాళ్ళ కేదో ఏర్పాటు చెయ్యా లని కల్లబొల్లి విచారం ఒలకబోస్తారు. అంతే, గాంధీ మహాత్ముడు చెప్పిందీ, చేసిందీ ఈ పెద్దల మూలాన గంగలో కలిసిపోయింది.

• పనులు చేయించుకుని పట్టెడన్నం పెట్టేలాగా- అన్నం కావాలిగాని పని చేసేదెవరు?

• అడుక్కుతినేవాళ్ళని వీధులంట తిరగనీయకండి — ఒకచోట కూర్చుని తినేవాళ్ళని అడుక్కుంటున్నారు.

• పాశవం చేతగాని ప్రభుత్వాన్ని చంపేద్దామా- ప్రజలే ప్రభుత్వమట ఎవర్ని ఎవరు చంపాలి?

• ఇవ్వడం కష్టం అయితే అడగడం అంతకన్న కష్టం- అడిగినా ఇవ్వకే ఏం చేయాలి?

• అడుక్కోవడం ఒక కళ. కాలేజీ లుంటే డిగ్రీలు పుచ్చుకునే వారు- వున్నవిగాని వాటికో పేరులేదు.

• అడగకపోతే ఆత్మహత్య తప్పని పరిస్థితి-అడిగితే లేదంటారని భయంతో అక్కరలేనట్లే వూరుకుంటారు.

• అడిగాడు గనుక అలుసైడు. అం తకు ముందు స్నేహితుడయినా సరే ఇక మర్యాదా, గౌరవం ఎందుకు?

• ఉన్నదాన్ని ఇవ్వడం త్యాగం ఐతే లేనిదాన్ని అడగడం ఎక్కువ త్యాగం

• అడగడమే ఆచారం వృత్తి. అది కళ. పైగా దబాయించి పుచ్చుకునే హక్కుంది వీళ్ళకి. లేదనడానికి వీల్లేదు.

• ఐతే వీళ్ళు అడుక్కునేవాళ్ళ.

వర్గంకాదు.

• దేశంలో ధనం లేకపోలేదు. (దేశమంటే మట్టికాదోయ్ - మనుష లోయ్) లేనిదల్లా హృదయం కావలసిన దల్లా ఇవ్వాలనే మనసు.

• రష్యా చీనాలలో ముష్టివా డెక్కడా లేడట-అంటే అందరూ హోల్ రష్యా హోల్ చీనా మొత్తం ముష్టి వాళ్ళే కాబోలు. విడిగా కొందరు ముష్టి వాళ్ళు లేరుకాబోలు.

బాసయ్యా! మనం ముష్టివాళ్ళం. ఎక్కడో కూచుని ఏదో కష్టసుఖాలు చెప్పుకుంటాం. ఈయనెవరయ్యా ప్రెస్ రిపోర్టర్‌లాగా తగులుకున్నాడు. ఆడికి ముష్టెత్తడం రాక జెలసీకొద్దీ మన సభ గురించి అవాకులూ, చవాకులూ రాసి-రాజకీయ నాయకుడిలాగా- మనకోసమే నంటాడు! ముష్టికళాకారులం- మనకి ఓ పార్టీ, యూనియన్ కావాలి.

మొత్తం హిందూదేశ జనాభాలో ముష్టివాళ్ళు నాల్గుకోట్లమందేనని తాతాజీ తక్కువ అంచనా వేశారు. ఇప్పుడు ఒక్క "తెలుగుదేశం"లోనే ఆరుకోట్ల మందిమిలేమూ?

- విజయలక్ష్మిరాజ్

---

కవిత:

# రసోరాజు సిత్రం

— రంధి సోమరాజు

ఓ కవిగో డింటికి
మరో గొప్ప కవిగోడొచ్చినాడు
వొన్నం తిందామా అన్నాడు కవిగోడు
ఆ గొప్ప కవిగోడు 'దావ' తవుతోం
దన్నాడు
ఎంటనే మంచీలు తెచ్చినాడు బుల్లి
కవిగోడు
"మం చీలా.... ఇస్కీ-లేదూ..." అంటూ
ఇస్కీ కవిగో డెల్లిపోసీడు.
పాపం సిన్నకవి బతిమాలుతూనే
వున్నాడు

అయ్యో బుడ్డి కవి నిల్సినాడు కాదు
లోపలున్నించి పెల్లాంవొచ్చి ఏడీ
మీ సేయుతుడు అంది
యిస్కీ-నేక ఎల్లిపోనాడన్నాడు
ఏటీ బుద్ది అంది పెల్లాం
'ఇయాల్టి రాజా బుద్ధి అంతే....'
అన్నాడు 'మరేద తెలీనోడు'
అని గొల్లు మన్నాడు.
మరేద ఏడ్సిందేటి అని గొల్లుమని
పోనాడు